W W W.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక





ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

12-5-2025




## పక్షులకు నీటి గిన్నెలు

జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో "విల్స్ ఫర్ వింగ్స్" పేరిట ఆదివారం సైకిల్ ర్యాలీ నిర్వహించారు. పక్షులకు వేసవిలో నీరు అందించాలనే నినాదంతో "ఒక గిన్నె నీరు - ఒక పక్షి ప్రాణం" అనే భావోద్వేగపు సందేశంతో ర్యాలీ చేపట్టారు.



# ఉన్నత శిఖరాలు చేరుకోవాలన్నదే నా ఆకాంక్ష

**దేవుణ్ణి కూడా అదే కోరుకున్నా...!**

**మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**


ప్రతీ ఒక్కరూ ఉన్నత శిఖరాలు చేరుకోవాలన్నదే తన ఆకాంక్ష అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు.

02




## తరిగిపోతున్న శనగకుంట..?

- మండల కేంద్రంలో ఆక్రమణకు గురవుతున్న చెరువుశిఖం భూమి..?
- ఎఫ్ టీ ఎల్ బౌండరీ లేకపోవడం వల్లనే అక్రమణ
- అధికారులు పట్టించుకోవడం లేదంటూ ఆరోపణలు..?
- తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్న ప్రజలు




# మంచుగొండ చెరువుపై మట్టి మాఫియా దాడి

**రైతుల మట్టిని లూటీ చేస్తున్న ప్రైవేటు సైన్యం**

**ఇటుక బట్టీలకే ఒండ్రు మట్టి తరలింపు ■ అధికార పార్టీ నేతల మట్టిలో దాగిన చక్రాలు**

ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలంలోని మంచుగొండ చెరువు ప్రాంగణం అక్రమ మట్టి తవ్వకాల కేంద్రంగా మారింది. ప్రజా హక్కులను పరిగణనలోకి తీసుకోకుండా, రైతుల పొలాలకు అవసరమైన ఒండ్రు మట్టిని ప్రైవేటు ఇటుక బట్టీలకు తరలిస్తూ, అధికార పార్టీ నాయకుల సంచలన పాత్రపై స్థానికంగా తీవ్ర స్థాయిలో చర్చ సాగుతోంది. ప్రభుత్వ కార్యాలయాలకు తక్కువ దూరంలో జరుగుతున్న ఈ మట్టిమాఫియా చర్యలు, అధికార యంత్రాంగ నిశ్శబ్దతను ప్రశ్నించాల్సిన పరిస్థితి ఏర్పడింది.

### అధికారుల మౌనమే ఆమోదం

గవర్నమెంట్ కార్యాలయాలకు కూతవేటు దూరంలో జరుగుతున్న ఈ చర్యలపై అధికారులు స్పందించకపోవడం, పాలక వ్యవస్థపై అనేక సందేహాలకు తావిస్తుంది. రెవెన్యూ, గ్రామ పంచాయతీ, పోలీస్ శాఖలపై ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది. మట్టిని అక్రమంగా తరలించడంపై ఎత్తున నేరంగా పరిగణించబడుతున్నా, ఇక్కడ మాత్రం కనీసం స్టే ఆర్డర్ లేదా విచారణ కూడా జరగకపోవడం గమనార్హం.

## మే 20న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

### టియుసిఐ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామయ్య



**ఖమ్మం సిటీ, మహా:** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతాంగా కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నాలుగు లేబర్ కోర్టులను రద్దు చేయాలని అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు పెన్షన్ 9000 ఇవ్వాలని స్కీం వర్కర్స్ ను ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ ను రెగ్యులేషన్ చేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తదితర డిమాండ్స్ తోని మే 2025. మే 20న జరుగు దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని జిరామయ్య పిలుపు ఇవ్వడం జరిగింది. ఈరోజు ఖమ్మం, టూ ఇల్లందు రొడ్ లో సమ్మె పోస్టర్ ఆవిష్కరించి అనంతరం టి యు సి ఐ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామయ్య పాల్గొని మాట్లాడుతూ దేశంలో కోట్లాదిమందిలో అసంఘటిత రంగంలో పనిచేస్తున్నారు. వారికి ఎలాంటి చట్టబద్ధత హక్కులు లేవు కేంద్ర ప్రభుత్వము 29 రకాల చట్టాలని రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ ను తీసుకురావడం అనేది చాలా దుర్మార్గమైనది కార్మికులను 12 గంటలు పని చేయాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నాయి ఇప్పటికైనా నరేంద్ర మోడీ ప్రభుత్వము కార్మికుల పట్ల నిర్లక్ష్య వైఖరిని విడనాడాలని కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని అసంఘటిత రంగంలో పని చేస్తున్న వారికి సమాన పనికి సమాన వేతనం సుప్రీంకోర్టు చెప్పిన ప్రకారం 29 వేల రూపాయలు ఇవ్వాలని తదితర డిమాండ్స్ తోని దేశవ్యాప్తంగా జరుగు సమ్మెలో సంఘటిత సంఘటిత రంగంలో పనిచేస్తున్నటువంటి కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు ఇవ్వడం జరిగింది. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో టియుసిఐ ఖమ్మం నగర అధ్యక్ష కార్యదర్శులు మొలకలపల్లి లక్ష్మీనారాయణ కే శ్రీనివాస్ నాయకులు బొమ్మకంటి రమేష్ పెరబోయిన వెంకన్న జి రాంబాబు సైదులు తదితరులు పాల్గొన్నారు

## బీఆర్ఎస్‌ది కమీషన్ల సర్కార్ కాంగ్రెస్‌ది ప్రజల గవర్నమెంట్

### ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి



**తల్లాడ, మహా:** గతంలో పదేళ్లు పాలించిన బీఆర్ఎస్ ది పూర్తిగా కమీషన్ల సర్కార్ అని, ఇప్పుడు కాంగ్రెస్ హయాంలో ప్రజా ప్రభుత్వం నిర్వహిస్తున్నామని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. ఆదివారం తల్లాడ మండలం స్టేజీ పినపాక గ్రామంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయితో కలిసి.. రూ.15 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. ప్రభుత్వం వేలాది కోట్లతో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తో%శీ%దని తెలిపారు. ప్రభుత్వ పథకాలను గ్రామీణ ప్రాంతాల్లో మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, స్థానిక నాయకులు గుర్రం శ్రీనివాసరావు, పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పార్టీ విస్తరణకు సిపిఐ శ్రేణులు కృషి చేయాలి




భద్రాద్రి కొత్తగూడెం మే 11 (మహా): పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు గుర్తించి వాటిని పరిష్కరించేవిధంగా కృషి చేయడం ద్వారా పార్టీ విస్తరణకు నాయకులు, కార్యకర్తలు శక్తివంచన లేకుండా కృషి చేయాలనీ సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. పట్టణంలోని రామవరం సెంటర్లో నూతనంగా ఏర్పాటు చేసిన పార్టీ జెండాను ఆవిష్కరించి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. కార్మికవర్గానికి, పేదప్రజలకు అనునిత్యం సేవలందించేది కమ్యూనిస్టు పార్టీ, ఏఐటీయూసీనేనని అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో సిపిఐకి ఎదురులేదని, ప్రజలకు అందించిన సేవల ఫలితంగాలో రోజురోజుకు జనాదరణ పెరుగుతుందని అన్నారు. సమావేశంలో నాయకులు కంచర్ల జమలయ్య, జి వీరాస్వామి, మునిగడప వెంకటేశ్వర్లు, భూక్యా శ్రీను, ఎస్ కె ఫహీమ్, పాటి మోహన్, మాతంగి లింగయ్య, మాటేటి గోపాల్, గురుమూర్తి, గోపి, తూముల శ్రీనివాస్, గుత్తుల శ్రీనివాస్, ఖయూమ్, నగేష్, అంకుస్, సింగిరాల రమేష్ దితరులు పాల్గొన్నారు.



# ఉన్నత శిఖరాలు చేరుకోవాలన్నదే నా ఆకాంక్ష

### మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

**నేలకొండపల్లి, మహా:** ప్రతీ ఒక్కరూ ఉన్నత శిఖరాలు చేరుకోవాలన్నదే తన ఆకాంక్ష అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. నేలకొండపల్లి మండలం శంకరగిరి తండాలో జరిగిన శ్రీ సీతారామ లక్ష్మణ, ఆంజనేయ, శిఖర, ధ్వజ ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... ప్రజలందరూ ఎల్లప్పుడూ సుభిక్షంగా ఉండాలని, వివిధ రంగాల్లో ఉన్న వారందరినీ ఉన్నత శిఖరాలకు చేర్చాలని దేవుణ్ణి కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం మంగాపురం తండా తదితర ప్రాంతాల్లో జరిగిన వివాహ వేడుకల్లో మంత్రి పొంగులేటి పాల్గొన్నారు. నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని నూతన వధూవరులను ఆశీర్వదించి పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు.

## ఘనంగా ఆర్జేసి పూర్వ విద్యార్థుల సమ్మేళనం




**ఖమ్మం సిటీ, మహా:** ఖమ్మం నగరం లోని ఆర్జేసి డిగ్రీ కళాశాల 2000బి2003 బిఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరికొకరు పలకరించుకుంటూ సందడి చేశారు. ఆటపాటలతో ఉత్సాహం గా గడిపారు. ఒక్కసారి గా చిన్న పిల్లలు గా మారి పోయి డ్యాన్స్ లతో హుషారు గా గడిపారు. ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ హాజరు కాగా విద్యార్థులు ఆనాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకొంటూ ఉల్లాసం గా గడిపారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. భవిష్యత్ లో ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని ఆకాంక్షించారు. తమ కళాశాల నుండి ఇప్పటి వరకు 25 వేల మంది విద్యార్థులుబయటకు వెళ్ళి వివిధ రకాల ఉద్యోగాలలో స్థిర పడటం అభినందనీయం అన్నారు. తమ విద్యార్థులు సేవా రంగంలో ఎల్ల వేళలా ముందు %శీ%టారని తెలిపారు. ఆర్జేసి కళాశాల అంటే క్రమ శిక్షణ కు మారుపేరని తెలిపారు. దీనిని భవిష్యత్ లోనూ చెప్పు కొనేలా విద్యార్థులు మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కెమిస్ట్రీ శ్రీనివాస రెడ్డి, బోటనీ లక్ష్మణ్ రావు, ఆర్జేసి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎ. లింగయ్య, పూర్వ విద్యార్థులు రామారావు, నాగమణి, చైతన్య, సుప్రియ, వెంకటేశ్వర్లు, సాగర్ తదితరులు పాల్గొన్నారు...

# అనుసంధానం అడుగు ముందుకు పడడం లేదు

- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్
- రబీ సీజన్ ధాన్యం దిగుమతి విషయంలో ప్రభుత్వంకి మిల్లర్ల మధ్య వివాదం
- పరిష్కారం చేసి ధాన్యం కొనుగోలు
- యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి
- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు

**ఖమ్మం సిటీ, మహా:** ఉమ్మడి ఖమ్మం జిల్లా లో సాగర్ ఆయకట్టు తో కలిపి ఆరున్నర లక్షల ఎకరాలకు సాగునీరు అందించే దుమ్ముగూడెం సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయుటకు ముగ్గురు మంత్రులు ఉన్న అడుగు ముందుకు పడడం లేదు అని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్ రావు అన్నారు.ఆదివారం ఖమ్మం సుందరయ్య భవన్ లో మాది నేని రమేష్ అధ్యక్షతన జరిగిన తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా కమిటీ సమావేశంలో సుదర్శన్ మాట్లాడుతూ మంత్రులు సమీక్ష సమావేశాలు నిర్వహించడం తప్ప బడ్జెట్ లో నిధులు కేటాయింపులు మాత్రం చాలా తక్కువగా ఉన్నాయి అన్నారు. ప్రాజెక్ట్ ప్రధాన కెనాల్ పూర్తి చేసి పాలేరు రిజర్వాయర్ అనుసంధానం పనులు నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో ఖమ్మం జిల్లా లో సాగు నీరు సమస్యలు మరింత వచ్చే అవకాశం ఉందని అన్నారు. సీతారామ ప్రాజెక్ట్ పూర్తి చేయుటకు అవసరమైన నిధులు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ లాగా రబీ సీజన్ ధాన్యం క్వింటాక 67 కేజీ ల బియ్యం ప్రభుత్వం కి మిల్లర్ల అందించాలనే నిభందనలు వల మిల్లర్ల రబీ సీజన్ ధాన్యం నూకలు శాతం ఎక్కువ గా వస్తాయి గిట్టుబాటు కావడం లేదు అంటే ప్రభుత్వం మొండి గా వ్యవహరించడం తో మిల్లర్ల రైతులు ధాన్యం క్వింటాళ్ల కు ఐదు నుంచి పది కేజీలు తరుగు పేరుతో కట్టింగ్ చేస్తున్నారు అని రబీ సీజన్ ధాన్యం నుంచి ప్రభుత్వం రిటన్ బియ్యం ఖరీఫ్ సీజన్ కంటే తక్కువ తీసుకోవాలి అని డిమాండ్ చేశారు తరుగు పేరుతో రైతులు నుంచి కట్టింగ్ చేయుటకు ప్రభుత్వం అవకాశం ఇవ్వకుండా చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు, అకాల వర్షాలు వస్తున్న నేపథ్యంలో ఖమ్మం జిల్లా లో ధాన్యం కొనుగోలు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి అని కోరారు ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ కె మీరా, గోడవర్తి నాగేశ్వరరావు, దుగ్గి కృష్ణ, సహా కార్యదర్శులు రచ్చా నరసింహారావు,బిక్కసాని గంగాధర్, మహిళా రైతు జిల్లా కో కన్వీనర్లు బొంతు సమత, గూడూరి ఉమా, తుళ్ళూరు రమేష్, మల్లెంపాటి రామారావు దొండపాటి నాగేశ్వరరావు, బాణాల శ్రీనివాసరావు,కుసుపూడి మధు తదితరులు పాల్గొన్నారు






## మంచుగొండ చెరువుపై

# మట్టి మాఫియా దాడి

**రఘునాథపాలెం - మహా:** ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలంలోని మంచుగొండ చెరువు ప్రాంగణం అక్రమ మట్టి తవ్వకాల కేంద్రంగా మారింది. ప్రజా హక్కులను పరిగణనలోకి తీసుకోకుండా, రైతుల పొలాలకు అవసరమైన ఒండ్రు మట్టిని ప్రైవేటు ఇటుక బట్టీలకు తరలిస్తూ, అధికార పార్టీ నాయకుల సంచలన పాత్రపై స్థానికంగా తీవ్ర స్థాయిలో చర్చ సాగుతోంది. ప్రభుత్వ కార్యాలయాలకు తక్కువ దూరంలో జరగుతున్న ఈ మట్టిమాఫియా చర్యలు, అధికార యంత్రాంగ నిశ్శబ్దతను ప్రశ్నించాల్సిన పరిస్థితి ఏర్పడింది. రఘునాథపాలెం మండలం పరిధిలోని మంచుగొండ చెరువుపై అక్రమ మట్టి తవ్వకాలు నిత్యకృత్యంగా మారాయి. చెరువు పరిసరాల్లోనూ, ఆయా పొలాలలోనూ రైతుల సాగు అవసరాల కోసం ఉన్న ఒండ్రు మట్టిని యాంత్రిక పద్ధతుల్లో తవ్వి, తారసపడిన టిప్పర్లలో ఇటుక బట్టీలకు తరలిస్తున్నారు. గ్రామస్థుల సమాచారంతో వెలుగులోకి వచ్చిన ఈ వ్యవహారం, స్థానిక రాజకీయ నాయకుల మద్దతుతో సాగుతుందని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### పర్యావరణానికి తీవ్ర నష్టం

ఈ తరహా తవ్వకాలు చెరువుకు పునర్జీవం ఇచ్చే వర్షపు నీటి నిల్వ సామర్థ్యాన్ని దెబ్బతీస్తాయి. ఇటువంటి మట్టి తరలింపుల వల్ల భూగర్భ జలాల పెరుగుదలపై ప్రతికూల ప్రభావం చూపుతుంది.రైతులకు సాగు కొరకు అవసరమైన మట్టిని ఇతర ప్రాంతాలకు తరలించడం వల్ల భవిష్యత్‌లో భూసారతా బాగా తగ్గే ప్రమాదం ఉంది.

### ప్రశ్నిస్తే బెదిరింపులు...

ఈ తరహా అక్రమాలకు వ్యతిరేకంగా గళమెత్తే వారిని బెదిరిస్తూ, స్థానిక నాయకులు మౌనంగా ఉండాలంటూ ఒత్తిడి తెస్తున్నారని సమాచారం. ప్రజలు బహిరంగంగా మాట్లాడేందుకు కూడా భయపడుతున్నారు. నలుగురు రైతులు ఇప్పటికే పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ, చర్యలు గాలికొదిలినట్టే కనిపిస్తున్నాయని వాపోతున్నారు.



### ప్రైవేటు సైన్యం మద్దతుతో 'బలప్రయోగం'

ఈ మట్టి తరలింపును సాగించేందుకు దాదాపు నాలుగు భారీ ప్రొక్లెయినర్లు, పది వరకు టిప్పర్లు ఉపయోగిస్తున్నట్టు స్థానికులు వెల్లడించారు. ఈ ప్రాంతాన్ని ఓ రహస్యంగా మారుస్తూ, అడ్డుకునే వారిపై దౌర్జన్యానికి దిగేందుకు ప్రైవేటు సైన్యం మాదిరిగా వ్యవహరిస్తున్న సిబ్బంది గస్తీ నిర్వహిస్తున్నారు. ప్రజలు ఫోన్ ద్వారా అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ, ఫలితం లేకుండా పోయిందని వాపోతున్నారు.

### అధికారుల మౌనమే ఆమోదం?

గవర్నమెంట్ కార్యాలయాలకు కూతవేటు దూరంలో జరుగుతున్న ఈ చర్యలపై అధికారులు స్పందించకపోవడం, పాలక వ్యవస్థపై అనేక సందేహాలకు తావిస్తుంది. రెవెన్యూ, గ్రామ పంచాయతీ, పోలీస్ శాఖలపై ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది. మట్టిని అక్రమంగా తరలించడం పైఎత్తున నేరంగా పరిగణించబడుతున్నా, ఇక్కడ మాత్రం కనీసం స్టే ఆర్డర్ లేదా విచారణ కూడా జరగకపోవడం గమనార్హం.

### అధికార పార్టీ నేతల పాత్రపై ఆరోపణలు

ఈ అక్రమ కార్యకలాపాల వెనుక నలుగురు అధికార పార్టీకి చెందిన నాయకులు ఉన్నారని, వారే మాఫియాను నడిపిస్తున్నారని గ్రామస్తులు ఫిర్యాదులు చేస్తున్నారు. చెరువు భూముల హక్కులపై ప్రభుత్వ పత్రాలు తమ వద్ద ఉన్నాయంటూ, అధికారులను బెదిరిస్తూ దళారీ వ్యవస్థ ద్వారా మట్టిని క్రమంగా తరలిస్తున్నట్లు సమాచారం.

# భూ భారతితో సమస్యలు పరిష్కారం

## అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి



**బోనకల్, మే-11, మహా:** భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని, గ్రామాల్లో చేపడుతున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకోవాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఆదివారం అదనపు కలెక్టర్, బోనకల్ మండలం ఎల్. గోవిందాపురం గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సులో పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు. సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకుంటున్న రైతులతో సమస్యలు అడిగి తెలుసుకుని, భూ భారతి చట్టంపై అవగాహన కల్పించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావానికి తావునీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, ముటేషన్, నిషేధిత భూములు, ఆర్ఓఆర్ మార్పులు చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. రైతులకు, అధికారులకు సులభంగా అర్థం అయ్యేలా సామాన్య, గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి చట్టం ఉందన్నారు. హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు భూ భారతి లో అవకాశం ఉందన్నారు. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందన్నారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించిన మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేయవచ్చన్నారు. భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టంలో రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని తెలిపారు. భూదార్ కార్డుల జారీ జరుగుతుందన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని, మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి, ఎవరైనా ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దుచేసే అధికారం చట్టంలో ఉందన్నారు. కార్యక్రమంలో బోనకల్, మధిర మండల తహసీల్దార్లు ఏ. పున్నంచందర్, రాంబాబు, ఆర్ఐ లు మైథిలి, నవీన్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్వీఆర్ సేవలు అభినందనీయం



**దమ్మపేట ,మే11-మహా :** ఉచిత వైద్యశిభిరాలు ఏర్పాటు చేసి ఏజెన్సీ లోని గిరిజన ప్రజలకు ఆరోగ్య పరిక్షలు చేస్తున్న ఎల్వీఆర్ మల్టీ స్పెషాలిటీ వైద్యుల సేవలు అభినందనీయమని అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ అన్నారు. ఆదివారం మండలంలోని పట్వారిగూడెం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఎల్వీఆర్ సంస్థ ,బిగ్ టివి సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్యశిభిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె పలు వైద్యపరిక్షలు చేయించుకున్నారు. వందల సంఖ్యలో గిరిజనులు పలు గ్రామాలనుండి హాజరయ్యారు. అవసరమైన రోగులకు ఆస్తమా , షుగర్ ,బి.పి , రక్త శాతం , ఇసిజి ,వంటి పలు పరిక్షలను నిపుణులు చేశారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మేల్యే ను శాలువాతో సత్కరించటం జరిగింది. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉచిత క్యాంపుల ద్వారా నిరుపేద రోగులు వైద్యపరిక్షలు చేయించుకోవాలని , తద్వారా పెద్ద పెద్ద వ్యాధులను ముందస్తుగా గుర్తింపు చేయడం ద్వారా పెను సమస్యల నుండి రక్షణ పొందవచ్చని అన్నారు. ప్రాథమికంగా రోగ నిర్ధారణ పరిక్షలు చేసుకున్న తర్వాత మందులు కూడా ఎంతో విలువైనవి ఉచితంగా పొందడం గిరిజనులు అదృష్టం గా భావించాలని కోరారు. ఇటువంటి సేవలు అందిస్తున్న ఎల్వీఆర్ సంస్థను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మెన్ వాసం రాణీ శ్రీనివాస్ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొయ్యల అచ్యుతరావు , శ్రీరాముల ప్రసాద్ ,మడకం రాజేష్, బొల్లకొండ నాగేశ్వరరావు ,ముళ్ళపూడి వెంకటేశ్వరరావు , బిగ్ టివి సిబ్బంది పాల్గొన్నారు.

## పభుత్వ పాఠశాలలో ఫర్నిచర్ వాటర్ ట్యాంక్ అందజేత



**టేకులపల్లి - మహా:** సులానగర్ ప్రభుత్వ హైస్కూల్లో మల్లారెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ హైదరాబాద్,( సిఎంఆర్ సెట్ ) స్ట్రీట్ కాస్ స్వచ్ఛంద సంస్థ ద్వారా ఆదివారం సులానగర్ ప్రభుత్వ హైస్కూల్లో ఫర్నిచర్ వాటర్ ట్యాంక్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ... గత నెలలో పాఠశాలను సందర్శించినప్పుడు, స్వచ్ఛమైన మంచినీరు, స్కూల్ కి ఫర్నిచర్, మరుగుదొడ్లలో సరైన వాటర్ సౌకర్యం లేదని, అలాగే లైబ్రరీలో సరేనా పుస్తకములు,బ్లాక్ బోర్డ్స్ లేవని గుర్తించామని స్ట్రీట్ కాస్ సంస్థ ద్వారా, ఈరోజు పంపిణీ చేయడం జరిగింది అన్నారు. తల్లిదండ్రులు మాకు ఇచ్చినటువంటి పాకెట్ మనీతో తమ సొంత కార్యక్రమాలు కాకుండా. స్ట్రీట్ కాస్ అనే వేదిక ద్వారా అనేక కార్యక్రమాలు చేస్తున్నమని వారు గుర్తు చేశారు గత 11 సంవత్సరాలుగా మారుమూల ప్రాంతాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలలో, బాలికల కొరకు మరుగుదొడ్ల నిర్మాణం, పుస్తకాలు, వీధిలైట్లు, మూఢనమ్మకాలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. అనంతరం సులానగర్ మాజీ ఉప సర్పంచ్ ఉండేటి బసవయ్య, చరణ్ లు పాల్గొని మాట్లాడుతూ యువత తల్లిదండ్రులు ఇచ్చిన డబ్బులతో తమ సొంత ఖర్చులకు కాకుండా సమాజ అభివృద్ధిలో ఉపయోగిస్తున్నందుకు సొసైటీ వారిని అభినందించారు. ఈ కార్యక్రమం లో టేకులపల్లి ఎంఈఓ జగన్, డివిసనల్ ప్రెసిడెంట్ పూర్ణ, అసోసియేట్ ప్రెసిడెంట్ బల్లెం కీర్తనమాల, ట్రెజరర్ నికిత, జయంత్,వి. కెన్సీ, రాజి, ధీరాజ్, సింధు, దీక్షిత్ ఆకాష్, సేవా హృదయ్ ఆర్గనైజర్, బల్లెం చిట్టిబాబు, బల్లెం కరుణ, ఉపాధ్యాయులు లక్ష్మయ్య, దామళ్ల రాజయ్య, రమణ విద్యార్థులు పాల్గొన్నారు.

## వివాహవేడుకలో మంత్రి పొంగులేటి



**దమ్మపేట ,మే11-మహా :** మండల కేంద్రంలో రెవిన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం మెరిపించారు. చిన్నశెట్టి సత్యనారాయణ కుమారుడి వివాహ వేడులో తన సహచరులతో దర్శనమిచ్చారు. నూతన దంపతులకు పట్టు వస్త్రాలు అందించి ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఎంపి రామసహాయం రఘురాంరెడ్డి , ఎమ్మెల్యే జారె ఆదినారాయణ , నీటిపారుదల సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు , మట్టా దయానంద్ ,జూపల్లి రమేష్ ,బొర్రా రాజశేఖర్ ,సాయిల నర్సి ,పాస్టర్ దేవయ్య , పగడాల రాంబాబు ,చామర్తి సాయి ప్రసాద్ శాస్త్రీ ,చిన్నశెట్టి చిట్టి బాబు ,యుగంధర్ , మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆడపడుచులకు వరం.. కళ్యాణ లక్ష్మీ పథకం



**దమ్మపేట ,మే11-మహా :** మండల పరిదిలోని గండుగులపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కళ్యాణ లక్ష్మీ ,షాధిముబారక్ చెక్కు లను లబ్ధిదారులకు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆదివారం పంపిణీ చేశారు. 28 మంది లబ్దిదారులకు లక్షా నూట పదహారు రూపాయల చొప్పున దాదాపుగా 30 లక్షల రూపాయల చెక్కులను అందించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆడపిల్లల కు గర్బస్థ శిశువు దశ నుండి ఆరు పదుల అవ్వల వరకు సంక్షేమ పథకాలను అందించేది కేవలం ఇందిరమ్మ రాజ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే సాధ్యమన్నారు. ప్రతి ఒక్కరూ వివాహ సమయంలో తప్పనిసరిగా కళ్యాణ లక్ష్మీ పథకానికి అవసరమైన అన్ని దృవ పత్రాలను పొందుపరుచుకొని లబ్ది పొందాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ తశీల్దార్ వాణి , కాంగ్రెసు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్వార్థం లేని ప్రేమకు తల్లి ప్రేమ ప్రతీక



**భద్రాద్రి కొత్తగూడెం మే 11 (మహా) :** స్వార్థం లేని ప్రేమకు తల్లి ప్రేమ ప్రతీక అని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. పట్టణంలోని రామవరం సెంటర్లో మదర్స్ డే సందర్భంగా జంజర్ల కృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉత్సవంలో అయన పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరి జీవితంలో తల్లి మొదటి స్నేహితురాలిని, మొదటి గురువని పేర్కొన్నారు. మాతృశక్తి లేనిదే సమాజం లేదని,. మహిళా శక్తి లేకుండా దేశ అభివృద్ధి జరగదని, తల్లుల అభివృద్ధే కుటుంబాల అభివృద్ధి, అదే దేశ అభి వృద్ధికి పునాదిగా నిలుస్తుందని పేర్కొన్నారు. కనిపెంచిన తల్లిదండ్రులు మరువవద్దని, వారిని కడదాకా కంటికిరెప్పలా కాపాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కాపు సీతాలక్ష్మి, నాయకులు కంచర్ల జమలయ్య, జి వీరాస్వామి, మునిగడప వెంకటేశ్వర్లు, భూక్యా శ్రీను, ఎస్ కె ఫహీమ్, పాటి మోహన్, మాతంగి లింగయ్య, మాటేటి గోపాల్, గురుమూర్తి, గోపి, తూముల శ్రీనివాస్, గుత్తుల శ్రీనివాస్, ఖయూమ్, నగేష్, అంకూస్, సింగిరాల రమేష్, దాసు, జలీల్, రణధీర్, మర్రి కృష్ణ, విజయలక్ష్మి, దార లక్ష్మి, శంకర్, దాట్ల శ్రవణ్, అలీం, అనీఫ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పరంజ్యోతిరావుకు ఎమ్మెల్యే పరామర్శ




**భద్రాద్రి కొత్తగూడెం, మే 11 (మహా ):** అనారోగ్యం కారణంగా హైదరాబాద్ హాస్పిటల్లో చికిత్స పొందిన అనంతరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని 3ఇంక్లైన్ స్వగృహం లో విశ్రాంతి తీసుకుంటున్న జిల్లా కాంగ్రెస్ నాయకులు ,మాజీ జడ్పీటీసీ గిడ్ల పరంజ్యోతిరావు ను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి,కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు 3ఇంక్లైన్ లోని పరంజ్యోతిరావు ఇంటికి వెళ్లి పరామర్శించి యోగక్షేమలు అడిగి, ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే సాంబశివరావు తోపాటు సిపిఐ జిల్లా కార్యదర్శి సాబిర్ పాషా, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యురాలు బరిగెల సంపూర్ణ, అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర భాద్యులు డాక్టర్ మద్దెల శివకుమార్, సిపిఐ యువజన సంఘం జిల్లా నాయకులు బరిగెల భూపేష్ కుమార్, త్రీ ఇంక్లైన్ మాజీ ఉపసర్పంచ్ గుల్ల ఈశ్వర్, సిపిఐ సీనియర్ నాయకులు పుక్కల వసంత,ఎడ్ల రమేష్, నాగుల వెంకట్, ఉస్మాన్ పాషా,గుత్తుల సరోజినీ, వరలక్ష్మి, కాంగ్రెస్ నాయకులు ఎర్ర రాంబాబు, టీచర్ ఎంట్రి జయమ్మ, పడమటి ప్రవళిక, వై హిమబిందు, తదితరులు పరామర్శించారు.

## మీటర్ రీడింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



**ఖమ్మం సిటీ, మహా:** ఖమ్మం లో తెలంగాణ జనసమితి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించడానికి వచ్చినటువంటి తెలంగాణ జనసమితి పార్టీ అధ్యక్షులు మరియు ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం ను తెలంగాణ రాష్ట్ర విద్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్ నాయకులు కలిసి తెలంగాణ రాష్ట్ర విద్యుత్ సంస్థలోని మీటర్ రీడింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రాన్ని అందించారు . తెలంగాణ రాష్ట్రంలో సుమారు 2000 మంది మీటర్ రీడింగ్ కార్మికులు పనిచేస్తున్నారని , ప్రభుత్వ సంస్థ అయిన విద్యుత్ సంస్థల్లో దాదాపు 23 సంవత్సరాల నుండి మీటర్ రీడింగ్ తీసే పనిని చేస్తూ సంస్థకు ఆదాయాన్ని సమకూరుస్తూ , అత్యంత ముఖ్యమైన విధులు నిర్వహించడం జరుగుతుందని , సంవత్సరాలుగా సదరు సంస్థలు మా సేవలను వినియోగించుకుంటున్నాయి కానీ మాకు తగిన న్యాయం చేయడం లేదని , తెలంగాణ రాష్ట్రం వస్తే మా జీవితాలు బాగుపడతాయని , తెలంగాణా రాష్ట్రం కోసం అన్ని సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు అన్ని రకాల ఉద్యమాల్లో పాల్గొనడం జరిగిందని , గత ముఖ్యమంత్రి కి ఎన్నిసార్లు విన్నవించినా మా సమస్యలను ఏ మాత్రం ఖాతరు చేయలేదని , తెలంగాణా రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి బాటలో నడిపిస్తూ బంగారు తెలంగాణాను సాధించే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తోందని , కాంగ్రెస్ పార్టీకి అనుబంధంగా ఉండి ఎంఎల్సీగా ఉన్న తమరు మా యొక్క సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని భావిస్తున్నామని అన్నారు . ఈ కార్యక్రమంలో టిజిఎన్ పి డి సి ఎల్ అధ్యక్షులు వెలిచేటి రాజా , రాష్ట్ర ఉపాధ్యక్షులు వేమూరి వీరయ్య , నాగేశ్వరావు , అనిల్ , మల్లేశ్వరరావు , వంశీ , నాగార్జున , బాలు , నరేష్ , నవీన్ , మధు పాల్గొన్నారు .



# ఎంపీ వద్దిరాజు మూగ జీవాలకు పండ్లు అందజేత

**ఖమ్మం - మహా:** ఆకలితో నఖనఖలాడుతున్న మూగజీవాలకు (కోతులు) రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దిండిగాల రాజేందర్ తదితరులు ఆహారాన్ని (పండ్లు)అందించారు.అడవుల్లో పండ్లు, ఫలాలు దొరకని పరిస్థితులు తలెత్తడంతో కోతులు ఆకలితో అలమటిస్తూ ఆహారాన్ని వెతుక్కుంటూ రోడ్లపైకి రావడం జరుగుతున్నది.కాగా,ఎంపీ రవిచంద్ర,ఎమ్మెల్సీ మధు, బీఆర్ఎస్ నాయకుడు రాజేందర్ తదితరులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం దాసుతండాలో మాజీ ఎమ్మెల్యే హరిప్రియ-హరిసింగ్ ఇంట్లో జరిగిన శుభ కార్యానికి హాజరై ఖమ్మం తిరిగి వస్తుండగా రోళ్లపాడు అటవీ ప్రాంతంలో రోడ్డుపై ఆగి కోతులకు అరటి పండ్లు,పుచ్చ కాయలు,నీళ్లు అందించి వాటి ఆకలిని, దాహార్తిని తీర్చి పుణ్యం మూట కట్టుకున్నారు.ఎంపీ రవిచంద్ర ఖమ్మం-ఇల్లందు-కొత్తగూడెం మార్గంలో తరుచూ రాకపోకలు సాగిస్తుంటారు.ఈ సందర్భాలలో ఎంపీ రవిచంద్ర తన కారులో అరటి పండ్ల గెలలు వేసుకుని వచ్చి ఆ మూగ జీవాలకు ఆహారాన్ని అందించి వాటి ఆకలి తీరుస్తుంటారు.ఇదేమాదిరిగా ఆదివారం ఎంపీ వద్దిరాజు ఎమ్మెల్సీ మధు, బీఆర్ఎస్ సీనియర్ నేత దిండిగాల తదితరులతో కలిసి వాటికి ఆహారాన్ని అందించి తమ విశాల హృదయాన్ని,దయాగుణాన్ని మరోసారి చాటుకున్నారు.

## కేఓసి పిఓకు సమ్మె నోటీస్ అందజేసిన టియుసిఐ నాయకులు



**టేకులపల్లి - మహా:** కోయగూడెం ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ అధికారి గోవిందరావు, టిప్పర్ అసోసియేషన్ అధ్యక్షులు నరసింహారావు సమ్మె నోటీసును అందజేశారు. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి షేకేయాకుబ్ షావలి, మోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాయం వెంకన్న, పాల్గొని మాట్లాడుతూ... మే 20న దేశవ్యాప్తంగా జరిగే సమ్మెలో కే ఓసీ బొగ్గు టిప్పర్ల ద్వారా, ఇల్లందు కొత్తగూడెం నవభారత్ బిపిఎల్ తదితర ట్రాన్స్పోర్ట్ చేస్తున్న, సమ్మెలో పాల్గొంటున్నారని పి ఓ తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... కేంద్రంలోని బిజెపి సర్కార్, యాక్సిడెంట్లకు డ్రైవర్లని దోషులుగా చేస్తుందన్నారు. మోటార్ హిట్ అండ్ డ్రైవ్ చట్టాన్ని తెచ్చి డ్రైవర్లకు కంటిమీద కునుకు లేకుండా చేస్తుందన్నారు. దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు మే 20న ఒకరోజు సమ్మెను జయప్రదం చేయాలని కే ఓ సి టిప్పర్ డ్రైవర్లకు పిలుపునిచ్చారు. టేకులపల్లి ఏరియా కార్యదర్శి జరుపుల సుందర్, బ్రాంచ్ కార్యదర్శి గూగులోత్ మధార్ పాల్గొన్నారు.



# పేద ప్రజలకు అండగా ఎర్ర జెండా

## సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయోధ్య

**మణుగూరు,మహా:** ప్రజలకు నిత్యం అండగా ఎర్ర జెండా నిరంతరం , పని చేస్తుందని, వారి హక్కుల కోసం సిపిఐ పోరాడుతుందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య అన్నారు.ఆదివారం ఉదయం సమితి సింగారం పంచాయితీ పరిధిలో మాదాడి సురేష్ ప్రాంగణంలో వేర్పుల నరేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు అండగా నిత్యం సీపీఐ పోరాటాలు కొనసాగించామని, మణుగూరు అభివృధి లో సీపీఐ పాత్ర మరువలేనిదని వారు అన్నారు. సింగారం కాలీ చేయించాలని,సింగరేణి అధికారులు మట్టి తీసుకొచ్చి ఊరుమీద పోయాలని చూస్తే కమ్యూనిస్టు పార్టీ అడ్డుపడి , పేద ప్రజల కోసం,గిరిజనుల కోసం పోరాడి ఊరును కాపాడిన చరిత్ర సిపిఐ పార్టీదన్నారు.పేద ప్రజల కోసం ఎవరు పట్టించుకోరని, అధికారంలో వున్న లేకున్నా పేద ప్రజల కోసంసీపీఐ పార్టీ గా పని చేస్తున్నామన్నారు. ఎన్నికల ముందు మాయ మాటలు చెప్పే నాయకుల మాటలు నమ్మవద్దని వారు హితవు పలికారు. కమ్యూనిస్టు పార్టీ నీ కాపాడు కోవాల్సిన బాధ్యత మీ అందరి మీద ఉందన్నారు.గెలుపు ఓటములు సహజమని సిద్ధాంతం కోసం నైతిక విలువలు కట్టుబడి పని చేయాలన్నారు.సిపిఐ మణుగూరు మండల కార్యదర్శి జంగం మోహన్ రావు మాట్లాడుతూ ఎందరో త్యాగ మూర్తులు పార్టీ కోసం ఉన్న ఆస్తులను భూములను త్యాగం చేశారని పార్టీ కోసం నిలబడి జీవితాలను త్యాగం చేశారని కాంగ్రెస్ పార్టీ కర్షకుల పక్షాన కార్మికుల పక్షాన పేదవారి గల పక్షాన నిరంతరం పోరాట కొనసాగిస్తూనే ఉంటుందని అలాంటి పార్టీలో పని చేయడం సంతోషమని ప్రజలు దీనిని ఆదరించాలన్నారు. ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, రైతు సంఘం జిల్లా నాయకులు మంగి వీరయ్య,జిల్లా సమితి సభ్యులు ఎస్కే సర్వర్, సోందే కుటుంబరావు, మాజీ ఎంపీపీ ఎడారి రమేష్,సిపిఐ సీనియర్ నాయకులు రుద్ర నాగరాజు ,మహిళా సమైక్య మండల అధ్యక్ష కార్యదర్శులు బోలగని సమ్మక్క దుబ్బాక నిర్మల, మాజీ వార్డు మెంబర్లు కమిటీ సత్యనారాయణ వజ్జా వెంకటేశ్వర్లు, ఎ ఐ టి యు సి కోశాధికారి కొత్తపల్లి సీతారాములు, కార్యవర్గ సభ్యులు ఆధర్ల రాములు, పులిగల రమేష్, జక్కుల రాజబాబు,యనమల సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.సిపిఐ పార్టీలో గతంలో పని చేసి కొన్ని కారణాలవల్ల బయటకు వెళ్లిన పొడుతూరి రాములు తిరిగి సమితిసింగారం జనరల్ బాడీ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు అయోధ్య సమక్షంలో ఆదివారం తిరిగి పార్టీలో చేరారు.

## పక్షులకు నీటి గిన్నెలు



**ఖమ్మం, మహా:** పక్షులకు వేసవిలో నీరు అందించాలనే నినాదంతో "ఒక గిన్నె నీరు – ఒక పక్షి ప్రాణం" అనే భావోద్వేగపు సందేశంతో ర్యాలీ చేపట్టారు. "వనాలు రక్షించండి – దేశాన్ని కాపాడండి", "నీటి సంరక్షణ – వృక్షాల రక్షణ" వంటి నినాదాలతో ప్రజలలో అవగాహన పెంచే ప్రయత్నం చేశారు.పర్యావరణాభిమానులను, విద్యార్థులను, డాక్టర్లను, ఉపాధ్యాయులను, వ్యాపారవేత్తలను, సామాజిక కార్యకర్తలను ఒకే వేదికపై చేర్చింది. ఉదయం ఏడుగంటలకు లకారం ట్యాంక్‌బండ్ వద్ద ప్రారంభమైన ఈ సైకిల్ యాత్ర, వెలుగుమట్ల అర్బన్ పార్క్ వరకు సుమారు పది కిలోమీటర్ల పాటు సాగింది.ర్యాలీలో పాల్గొన్న ప్రతి వ్యక్తి స్వయంగా మట్టి గిన్నెలు కొనుగోలు చేసి వాటిని అటవీశాఖకు అందజేశారు. ఆ గిన్నెలు ద్వారా పక్షులకు నీరు అందించేందుకు చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి సైకిల్ యాత్రికుడికి అటవీశాఖ ప్రశంసాపత్రాలు అందజేసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పోలీస్ కమిషనర్ శ్రీ సునీల్ దత్ , జిల్లా అటవీ అధికారి శ్రీ సిద్ధార్థ విక్రమ్ సింగ్ , అటవీ శాఖ అధికారి మంజుల, ఖమ్మం అటవీ శ్రేణి అధికారి నాగేశ్వరరావు, విభాగాల సిబ్బంది, డాక్టర్లు, ఉపాధ్యాయులు, ఎంఆర్‌వోలు, వ్యాపారవేత్తలు, పర్యావరణ కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారజల కేంద్రంలో పోలీసుల మాక్ డ్రిల్



**మణుగూరు, మహా:** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో అశ్వాపురంలోని హెవీ వాటర్ ప్లాంట్ నందు మాకు డ్రిల్ ను నిర్వహించారు.ఏదైనా అత్యవసర సమయంలో మరియు ఆకస్మిక దాడి జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు,సందర్భానుసారంగా రక్షణ కొరకు తీసుకోవాల్సిన చర్యలను సిబ్బందికి తెలియపరుస్తూ ఈ మాక్ డ్రిల్ ను ఏర్పాటు చేయడం జరిగిందని డిఎస్పీ రవీందర్ రెడ్డి వెల్లడించారు.భారజల కేంద్రంలో ఉద్యోగులు పనిచేసే చోట మరియు కాలనీలో నివసించే వారి కుటుంబాలు అత్యవసర సమయంలో అలారం సిస్టంను వినియోగించినప్పుడు పాటించవలసిన నియమ నిబంధనల గురించి వివరించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐఎస్ఎఫ్ కమాండెంట్ అమిత్ కుమార్, అశ్వాపురం సిఐ జి అశోక్, ఎస్ఐ మధు ప్రసాద్ మరియు సిఐఎస్ఎఫ్ సిబ్బంది అశ్వాపురం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోండి



**కూసుమంచి, మే 11, మహా:** ప్రభుత్వం విద్యా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కూసుమంచి ఎంఈవో రాయల వీరస్వామి తెలిపారు. ప్రభుత్వం కూసుమంచి ఉన్నత పాఠశాల, కూసుమంచి కేజీబీవీలలో శిక్షణ శిబిరాలు ఏర్పాటుకు ఉత్తర్వులు ఇచ్చిందని పేర్కొన్నారు. సోమవారం నుంచి ప్రారంభించి 15 రోజుల పాటు నిర్వహించనున్నట్లు తెలిపారు. సమీపంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా మెళకువలు నేర్చుకోవాలన్నారు. ఈ శిబిరాల్లో క్రీడలు, డ్యాన్సులు, డ్రాయింగ్ , స్పోకెన్ ఇంగ్లీషు తదితర అంశాలపై తర్ఫీదు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.

## ఎర్రగడ్డతండాలో మురళీ నాయక్‌కు ఘన నివాళులు

**కూసుమంచి, మే 11, మహా:** ఇండియా పాకిస్తాన్ బోర్డర్ లో జరిగినటువంటి కాల్పులలో వీరమరణం పొందిన బంజారా ముద్దుబిడ్డ మురళి నాయక్ కు ఎర్రగడ్డ తండా గ్రామంలో యువకులు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించడం జరిగింది. వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని దేశం కోసం తన ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా యుద్ధంలో పాల్గొని చివరకు పాకిస్తాన్ చేతిలో మరణించడం చాలా బాధాకరం అయినప్పటికీ, ఎంత ధైర్యంతో ముందుకు వెళ్లిన మురళి నాయక్ కు దేశం రుణపడి ఉంటుందని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని ప్రకటిస్తున్నాం ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.



## నెల నెలా వైద్య శిబిరం విజయవంతం



**నేలకొండపల్లి, మే 11 మహా:** సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు అమరజీవి నూతక్కి గంగాధరరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయంలో జరిగిన 29వ నెల నెలా వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ వైద్య శిబిరంలో 138మంది రోగులకు డాక్టర్లు వైద్య సేవలు అందించారు. వైద్య శిబిరంలో షుగర్, బీపీతో పాటు ఇతర సాధారణ జబ్బులకు డాక్టర్లు పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించారు. శరత్ మాక్సివిజన్ ఖమ్మం వారిచే 25 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. బీపీ షుగర్ వ్యాధులకు నెలకు సరిపడా మందులను కేవలం 100 రూపాయలకే అందించారు. ఈ సందర్భంగా ఎన్జీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు మాట్లాడుతూ వైద్య శిబిరానికి ప్రతి నెల ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎన్జీఆర్ ఫౌండేషన్ కోశాధికారి గుడవర్తి నాగేశ్వరరావు, సభ్యులు కట్టెకోల వెంకటేశ్వర్లు, దండా సూర్యనారాయణ, కొంగర నారాయణరావు, ఎస్.కె జమాల్ పాషా, వాలంటీర్ సేవలు అందించినవారు వల్లంచెట్ల భాస్కరరావు, ఏలూరి కోదండ రామారావు, దండా సైదారావు, అబ్దుల్ రహీం, ఈగ వసుంధర, బి హారిక, సామాల మల్లికార్జున్, డి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



మణుగూరు,మహా బీ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రజా భవన్ నందు మణుగూరు మండలానికి చెందిన 8 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు రూ,3,50,000 ల విలువ గల సిఎం ఆర్ఎఫ్ చెక్కులను పినపాక నియోజ కవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్, నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి , మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని వ్యక్తి మృతి

**టేకులపల్లి - మహా:** టేకులపల్లి మండలం రేకుల తండా గ్రామానికి చెందిన ధరావత్ సుక్కో 45 సం, వ్యక్తి ఉరి వేసుకుని మృతి చెందినట్లు, టేకులపల్లి ఎస్సై ఏ రాజేందర్, తెలిపిన వివరాల ప్రకారం మద్యానికి బానిసై తరచు కుటుంబ సభ్యులతో గొడవపడి కుటుంబ సభ్యులు తెలిపారని మృతుడి చెల్లి మృతి అనుమానం వ్యక్తం చేస్తూ ఫిర్యాదు చేశారని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

## ఘనంగా గ్రామ దేవతల ప్రతిష్ట



**కారేపల్లి, మహా:** కారేపల్లి మండలం శ్రీ వెంకట సాయినగర్ లో గ్రామదేవతలైన బొడ్రాయి, ముత్యాలమ్మ తల్లి, తో పాటు శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. వేద పండితులు నోముల ఆదినారాయణ, అక్కినపల్లి సంపత్ ఆచార్యులు, చింతోజు బ్రహ్మచారి, వెంకటస్వామి, వారి శిష్య బృందం చే... మంత్రోచ్చారణ నడుమ విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు సాంస్కృతిక నృత్యాలు చేస్తూ, పాటలు పాడుతూ భక్తి పారవశ్యాన్ని ప్రదర్శించారు. కుల మతాలకు అతీతంగా కాలివాసులు అందరూ చందాలు వేసుకొని దేవుడి కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవత విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమంతో వెంకట సాయినగర్ లో పండుగ వాతావరణం సంతరించుకుంది. ప్రతిష్ట కార్యక్రమం అనంతరం కాలనీలో మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం గ్రామదేవతలకు బోనాల సమర్పణ కార్యక్రమం ఉంటుందని.. శ్రీ వెంకట సాయి నగర్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు చాందావత్ లక్ష్మణ్, ఈసం భాస్కర్ లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు రాంబాబు, నాగేశ్వరరావు, రామారావు, దుర్గయ్య, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బతో వ్యక్తి మృతి



**కారేపల్లి, మహా:** కారేపల్లి భారత్ నగర్ కాలనీకి చెందిన వేమూరి వెంకన్న (53) వడదెబ్బతో ఆదివారం మృతి చెందాడు. ఇటీవల అనారోగ్యానికి గురైన వెంకన్న.. ఆదివారం ఎండ తీవ్రత అధికంగా ఉండటంతో వడదెబ్బకి మృతి చెందాడు. వెంకన్న సింగరేణి తహసిల్దార్ కార్యాలయంలో వీఆర్ఏ గా విధులు నిర్వర్తించాడు. మృతుడికి భార్య సుశీల, ఒక కుమార్తె , ఒక కుమారుడు ఉన్నారు.,



# అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇళ్ళు




**మణుగూరు,మహా:** బూర్గంపాడు మండలం సోంపల్లి గ్రామంలో పైలెట్ ప్రాజెక్టుగా నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ళు లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణ పనులను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పరిశీలించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇల్లు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే అన్నారు.బేస్ మెట్ వరకు పూర్తి చేసిన వెంటనే లక్ష రూపాయలు లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తామన్నారు. కార్యక్రమంలో బూర్గంపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుర్గంపూడి కృష్ణారెడ్డి , కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సబ్ స్టేషన్ భూ నిర్వాసితులతో అధికారుల చర్చలు

### పర్మనెంట్ ఉద్యోగం ఇవ్వాలి: నిర్వాసితులు

**కారేపల్లి, మహా:** కారేపల్లి మండలం భాగ్యనగర్ తండా సబ్ స్టేషన్ భూ నిర్వాసితులతో విద్యుత్ అధికారులు ఆదివారం కొత్త లింగాల సబ్ స్టేషన్ లో చర్చలు జరిపారు. చర్చలలో విద్యుత్ డీఈ రామారావు, ఏడీఏ ఆనంద్ నిర్వాసితులు లాకావత్ లక్ష్మీ, వాంకుడోత్ కళ్యాణ్, మాజీ జెడ్పిటిసి వాంకుడోత్ జగన్, మాజీ సర్పంచ్ ఇస్లావత్ బన్సీలాల్ లు పాల్గొన్నారు. సబ్ స్టేషన్ కప స్థలం ఇచ్చిన నిర్వాసితునికి ఆపరేటర్ పోస్టు ఇవ్వటానికి సుముఖంగానేఖ ఉన్నట్లు అధికారులు తెలిపారు. దీనికి సంబంధించి ఫైలు సీఎండీ దగ్గర ఉందని, ఆపరేటర్ పోస్ట్ కు ఒప్పుకుంటే వెంటనే నియామకపు ఉత్తర్వులు జారీ చేయడం జరుగుతుందని అధికారులు నిర్వాసితులకు గ్రామ పెద్దలకు వివరించారు. సబ్ స్టేషన్ నిర్మాణం సమయంలో కూడా ఆపరేటర్ పోస్ట్ ఇస్తామని చెప్పిన దానికి అనుగుణంగానే పోస్ట్ ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. భాగ్యనగర్ సబ్ స్టేషన్ నుండి విద్యుత్ సరఫరా కు ఆటంకం లేకుండా చేయాలని దీనివల్ల ఎనిమిది గ్రామాల ప్రజలు వోల్టేజీతో ఇబ్బంది పడుతున్నారని అధికారులు వివరించారు. సబ్ స్టేషన్ కు 14 గుంటల విలువైన భూమిని ఇచ్చామని, తమకు పరిహారంతో పాటు ఉద్యోగం ఇస్తానని అప్పటి అధికారులు, ప్రజాప్రతినిధులు హామీ ఇచ్చారని నిర్వాసితులు తెలిపారు. ఇప్పటివరకు పరిహారం కానీ ఉద్యోగం కానీ ఇవ్వకుండా తాత్సర్యం చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు విద్యుత్ శాఖలో పర్మినెంట్ పోస్టు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. దీంతో చర్చలు సఫలీకృతం కాలేదు ఈ చర్చలలో కారేపల్లి క్రాస్ రోడ్, కొత్తలింగాల సబ్ స్టేషన్ ఏఈలు సుధాకర్ రెడ్డి, శ్రీనివాసులు కామేపల్లి ఎస్సై గ్రామ పెద్దలు ఆలోత్ మోహన్, భూక్య యుగంధర్ లు పాల్గొన్నారు,






# తరిగిపోతున్న శనగకుంట..?

**కూసుమంచి, మే 11 మహా:** ఖాళీ స్థలం కనిపిస్తే కన్నేసి ఆక్రమించే ఈ రోజుల్లో.. చెరువు శిఖం భూమికి ఎఫ్ టీ ఎల్ బౌండరీ చేయకపోతే ఊరుకుంటారు..? అంతే కాదు..మండల కేంద్రంలోని కోట్ల విలువ చేసే భూమి కనిపిస్తే..అధికారులు పట్టించుకోకపోతే అక్రమించకుండా ఉంటారా..? అదే జరిగింది మండల కేంద్రంలో శనగకుంట వద్ద.. ఖమ్మం – సూర్యపేట ప్రధాన రహదారి పక్కనే కోట్ల రూపాయల విలువ చేసే భూమిని కొందరు అక్రమించుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.. చాలా మంది యువకులు సోషల్ మీడియాలో ప్రచారం చేస్తూ ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం వచ్చిన కొద్ది రోజుల నుంచే చెరువులను, చెరువు శిఖం భూములను రక్షించాలని సాక్షాత్తూ రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెబుతున్నప్పటికీ ఆచరణలో సాధ్యం కాలేదు..అందుకే కొంతమంది వ్యక్తులు చెరువు శిఖం భూమిని అందినకాడికి అక్రమించుకుంటున్నారు.. పూర్తి వివరాల్లోకి వెళ్తే కూసుమంచి మండలకేంద్రంలోని శనగకుంట రోజురోజుకూ కుశించుకుని పోతుందనడంలో ఏమాత్రం అతిశయోక్తిలేదు. శనగకుంట ఖమ్మం, సూర్యాపేట ప్రధాన రహదారికి ఆనుకుని ఉండటంతో పాటు చాలా ఖరీదు కల్గిన భూమి కావడంతో కొంతమంది ఆ భూమిని ఆక్రమించుకుంటూ వస్తున్నారు. ఈ కుంట విస్తీర్ణం రికార్డుల ప్రకారం సర్వే నంబర్ 201లో 37 ఎకరాల, 15 గుంటలు. ప్రస్తుతం ఈ కుంట విస్తీర్ణం 20 నుంచి 22 ఎకరాలు కూడా ఉండదంటే నమ్మాలి. ఈ కుంట ఆనుకుని ఉన్న రైతులు, తమ భూములకు ఆనుకుని ఉన్న ప్రభుత్వ కుంటలో గత పదిహేను సంవత్సరాలుగా ఏడాదికి కొంత, ఏడాదికి కొంత ఆక్రమించుకుంటూ వస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. కొందరు యువకులు చెరువు శిఖం భూమి ఆక్రమణకు గురవుతున్నట్లు సోషల్ మీడియాలో ప్రశ్నిస్తున్నారు. ఎవరు పట్టించుకోవడం లేదని చెబుతున్నారు. కొన్ని పార్టీల నాయకులు కూడా చెరువు శిఖం అక్రమాలపై రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది.

## ఎఫ్ టీ ఎల్ సరిహద్దు ఏర్పాటు చేస్తేనే పరిష్కారం..

శనగకుంట ఆక్రమణలు తొలగించి, హద్దులు గుర్తించి, కబ్జాకు గురికాకుండా చూడాలని సంబంధిత అధికారులను, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని స్థానిక ప్రజలు కోరుతున్నారు. కూసుమంచి మండల కేంద్రంలోని చెరువు శిఖం భూమి ఆక్రమణకు గురవుతున్న అంశంపై నీటిపారుదల శాఖ అధికారులు కానీ, రెవెన్యూ అధికారులు స్పందించాల్సి ఉంది. చెరువు శిఖం భూమి ఆక్రమణకు గురికాకుండా ఉండాలంటే కచ్చితంగా రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులు సంయుక్తంగా ఎప్ టీ ఎల్ సర్వే చేసి హద్దులతో పాటు పిన్షింగ్ ఏర్పాటు చేస్తే కచ్చితంగా కోట్ల విలువ చేసే భూమిని కాపాడే అవకాశం ఉంటుందని స్థానిక ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

## ఎఫ్ టీ ఎల్ సర్వే చేస్తాం: కరుణశ్రీ ఇంచార్జ్ తహసీల్దార్

శనగకుంట అక్రమాలపై ఇంచార్జ్ తహసీల్దార్ కరుణ శ్రీని వివరణ కోరగా శనగకుంట భూమిని కాపాడేందుకు గత కొద్ది నెలల క్రితం మా సిబ్బందితో కలిసి రెవెన్యూ హద్దులు ఏర్పాటు చేశాం. ఇంకా కొంత హద్దులు ఏర్పాటు చేయాల్సి ఉంది.నీరు ఉండడంవల్ల వెళ్లలేక పోయాం. నీటి పారుదలశాఖ అధికారులు ఎఫ్టీఎల్ (ఫుల్ ట్యాంకు లెవెల్) ఎక్కడవరకు తేల్చితే...ఆ ప్రకారం రెవెన్యూ హద్దులలోకి ఎవరైనా ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటాం.. ఎఫ్టీఎల్ పరిధి తేల్చేటప్పుడు సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని అక్రమాలను నివారిస్తాం అని తెలిపారు.